క్లుప్తంగా

ముగిసిన యోగా శిక్షణ


ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్‌రావు గురూజీ

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన యోగా, సుదర్శన క్రియ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు గురూజీ, జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు, యోగా టీచర్ కిశోర్, పొట్లపల్లి నర్సింహ, నీలకంఠం నరేష్, మైల సత్తయ్య, నారాయణ రమేష్, నాగచారి పాల్గొన్నారు.

'నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం'

చిట్యాల : మున్సిపాలిటీలోని ఒకటో వార్డు(శివనేనిగూడెం)లో నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఆ గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెబోయిన మహాలింగంయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

తప్పిన ప్రమాదం

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి శివారులో జాతీయ రహదారిపై ఉన్న వంతెనపై హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. కారును 30 అడుగుల వరకు లారీ లాక్కెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

'కంటి వెలుగు' ప్రారంభం


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఇస్మాయిల్‌పల్లి సర్పంచ్ అంజయ్య

కట్టంగూర్ : ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం


దగ్ధమవుతున్న ఇల్లు

నాంపల్లి : ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని మురికితండాలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్యాతండా గ్రామ పంచాయతీ ఆవాస గ్రామమైన మురికి తండాకు చెందిన రమావత్ మోతీలాల్ గ్రామ శివారులో తన వ్యవసాయ భూమిలో పూరి గుడిసె నిర్మించుకుని గొర్రెల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాత్రి వంట చేసుకునే సమయంలో ప్రమాదవశాత్తు గుడిసెకు మంటలు అంటుకుని చెలరేగాయి. దీంతో ఇంటిలో ఉన్న ధాన్యం, దుస్తులు విలువైన సామగ్రి, భూమి పత్రాలు, వ్యాపారానికి సంబంధించిన రూ.4లక్షల 50వేలు ప్రమాదంలో కాలిపోయాయి.

ఆర్థికసాయం అందజేత

మాడుగులపల్లి: మండలంలోని సీత్యాతండాకు చెందిన రమావత్ జాన్ ఐకేపీ కేంద్రంలో హమాలీ పనిచేస్తూ మంగళవారం వడదెబ్బతో మృతిచెందాడు. సల్కునూరు పీఏసీఎస్ చైర్మన్ స్పురధర్‌రెడ్డి బుధవారం జాన్ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.20వేలు అందజేశారు. అంతకుముందు మృతుడి కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్ నాయక్ పరామర్శించారు. ప్రత్యేక నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలని ఫోన్ ద్వారా శంకర్‌నాయక్ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, సర్పంచులు వెంకట్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మాధవరెడి పాల్గొన్నారు.

టెక్నికల్ కోర్సు ఫలితాలు విడుదల

రామగిరి(నల్లగొండ) : పాఠశాలల్లో టెక్నికల్ కోర్సులైన డ్రాయింగ్, టైలరింగ్ లోయర్ అండ్ హయ్యర్ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు డీఈఓ భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

' విమర్శలు మానుకోవాలి'

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల పెన్నిది మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించే అర్హత, బీఆర్‌ఎస్ నాయకులకు లేదన్నారు.

మారనున్న పాఠశాలల రూపురేఖలు

- మునుగోడు డివిజన్‌లో ముమ్మరంగా మన ఊరు–మన బడి పనులు
- మొత్తం 57 పాఠశాలలు ఎంపిక
- ఇప్పటివరకు 20 స్కూళ్లలో పనులు పూర్తి

మునుగోడు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. అందుకు మొదటి దఫాలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాలల్లో పనులు చేసేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తిచేసేలా అధికారులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు.

చేపడుతున్న పనులు ఇవి..
పాఠశాలల్లో చేపట్టే పనులపై పంచాయతీ రాజ్ ఏఈతో ప్రణాళిక సిద్ధం చేశారు. ఆ ప్రణాళిక ప్రకారం పాఠశాలకు అవసరమైన నిధులు మంజూరు చేశారు. విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం, మరుగు దొడ్ల నిర్మాణం, వంట గదులు, ప్రహరీ నిర్మాణం, ఉన్నత పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.


కిష్టాపురం ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు

57 పాఠశాలలకు రూ. 21 కోట్లు మంజూరు
మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మునుగోడు డివిజన్ వ్యాప్తంగా మొదటి దఫా మొత్తం 57 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు మొత్తం రూ. 21 కోట్ల నిధులు మంజూరు చేశారు. మొత్తం 57 పాఠశాలల్లో పనులు చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు 52 పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. అందులో 20 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. మిగిలిన 30 పాఠశాలల్లో దాదాపు 16 పాఠశాలల్లో 90 శాతం పనులు చేశారు. మిగిలిన 10 శాతం పనులు నెల రోజుల్లో పూర్తిచేసేలా అధికారులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి చేస్తున్నారు. పనులు పూర్తయిన మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం పాఠశాలను నెల రోజుల రోజు క్రితం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు.


లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డెస్క్ బెంచీలు

జూన్ నాటికి పనులు పూర్తి చేయిస్తాం
"మన ఊరు–మన బడి కార్యక్రమంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు వేగవంతంగా చేయిస్తున్నాం. డివిజన్ వ్యాప్తంగా మొత్తం 57 పాఠశాలలకు నిధులు మంజూరు కాగాఅందులో 20 పాఠశాలల్లో పనులు పూర్తి చేశాం. మరో 16 పాఠశాలల్లో 90 శాతం పనులు చేయించాం. మిగిలిన పనులు జూన్ నాటికి పూర్తి చేయిస్తాం.
–డి.రఘుపతి, పంచాయతీరాజ్ డీఈ

దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు


శివన్నగూడలో ధాన్యం తూకం చూస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివన్నగూడ, మర్రిగూడ, కుదభాక్షపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు లేకుండా పారదర్శకంగా పనిచేయాలని నిర్వాహకులకు సూచించారు.

స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం
మర్రిగూడలో పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం యరగండ్లపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం తనపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. రూ.1.11 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ మర్రిగూడ మండల కేంద్రంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు పందుల యాదయ్య, బాలెం నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, తహసీల్దార్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ స్పందన, సర్పంచ్ సబితాయాదగిరిరెడ్డి, ఎంపీటీసీ మమతగోపాల్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ
మర్రిగూడకు వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయాలని కోరుతూ యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని, శివన్నగూడ ముంపు నిర్వాసితులకు ఇంటి స్థలాల కేటాయించాలని, ఆరోగ్య మిత్రల వేతనాల పెంచాలని పలువురు ఎమ్మెల్యే కూసుకుంట్లకు వినతి పత్రాలు అందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, పీఏసీఎస్ డైరెక్టర్ గోపగోని వెంకన్న, సంఘం బంధం అధ్యక్షురాలు రజిత, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

చండూరు : తమ సమస్యలు పరిష్కరించాలని చండూరు మండలంలోని వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఎం చండూరు మండల కమిటీ సభ్యులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, లలిత, అరుణ, రాణి, అమృత, శశిక తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె మూడ రోజు బుధవారం కొనసాగింది. సమ్మెకు బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి సంఘీభావం తెలిపి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. కార్యక్రమంలో వీఓఏలు తండు సుశీల, సంధ్య, వీరభద్రయ్య, సత్యనారాయణ, ముషం శ్రీను, రామసుశీల, భాగ్య బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజుకు చేరిన వీఓఏల సమ్మె
శాలిగౌరారం : మండలంలోని వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడోరోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో మండలంలోని వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. సమ్మెకు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ సంఘీభావం తెలిపారు. వీఓఏల మండల అధ్యక్షురాలు బండ నాగమణి, కార్యదర్శి బి.నాగేష్, ఉపాధ్యక్షురాలు పి.సులోచన, వసంత, సంతోష, సాయి కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు చిట్యాలలో చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. బుధవారం సమ్మె శిబిరాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, వీఓఏలు ఏదుళ్ళ లక్ష్మీ, గుడిసె పద్మ, మహంకాళి వనజకుమారీ, గుడిసె సువర్ణ, పాకాల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, వడ్డెగాని విజయ పాల్గొన్నారు.


కట్టంగూర్ : సంఘీభావం తెలుపుతున్న బీజేపీ నాయకులు

నాంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఓఏలు చేస్తున్న సమ్మె బుధవారం 3వ రోజుకు చేరింది. సమ్మెకు ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలిపారు. సైదాబేగం, వెంకటమ్మ, సత్యనారాయణ, రోజారాణి, అలివేలు, మమత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 3వ రోజుకు చేరుకుంది. వారికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపారు. వీఓఏల మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంటా మంజుల, పానగంటి పద్మ, సిరియాల, పాపాచారి తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ చేయాలి

చిట్యాల : సబ్సిడీ గొర్రెల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి డీడీలు తీసుకోకుండా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో నేరుగా నగదు బదిలీ చేయాలని చిట్యాల కురుమ యువ చైతన్య సమితి నాయకుడు మెట్టు మధు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గొర్రెల కాపలాదారులు డీడీలు కట్టలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్యశిబిరం

శాలిగౌరారం: మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో నకిరేకల్‌కు చెందిన వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ అల్లి సైదులు ప్రారంభించారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ శేషరాజుపల్లి సునితారామచంద్రు, మాజీ సర్పంచ్ ముంజ ముత్తయ్య, వైద్యులు సోమా సంతోష్‌కుమార్, సోమ శుక్రత తదితరులు పాల్గొన్నారు.

తాలు పేరిట మిల్లర్ల కొర్రీలు


అనిశెట్టి దుప్పలపల్లి రైస్ మిల్లు బయట ఉన్న ధాన్యం లారీలు

రామగిరి(నల్లగొండ) : రైస్ మిల్లర్ల తీరుతో రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తోంది. 5 శాతం వరకు తాలు ఉన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు ప్రభుత్వం సూచించింది. కొన్ని రైస్ మిల్లులు ప్రభుత్వం నిబంధనలు పాటిస్తున్నటికీ కొంతమంది మిల్లర్లు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా తాలు ఉందని కొర్రీలు పెడుతున్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం నుంచి చిట్యాల సిద్ధార్థ, లక్ష్మి వెంకటేశ్వర మిల్లులకు 6 లారీలు, మిర్యాలగూడ ఎస్వీటీ మిల్లుకు 5 లారీలు పంపించగా ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నారు. అదేవిధంగా అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న ఓ రైస్ మిల్లుకు మంగళవారం ధాన్యం లారీని కేంద్రం నిర్వాహకులు పంపించారు. మిల్లు యజమాన్యం తాలు ఎక్కువ ఉన్నందున ధాన్యం దిగుమతి చేసుకోబోమని చెప్పారు. తాలు ఉన్నందున తూకంలో కోత పెడతామని చెప్పి లారీని దిగుమతి చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం మండలంలోని మరికొన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సదరు మిల్లుకు ధాన్యం లారీలను పంపించగా తాలు ఎక్కువ ఉందని చెప్పడం వల్ల లారీలు మిల్లు బయట నిలిచిపోయాయి. చాలావరకు రైస్ మిల్లర్లు ధాన్యంలో అరకొర తాలు ఉన్నప్పటికీ లారీలను దిగుమతి చేసుకుంటున్నారని, కొంతమంది మిల్లర్లు మాత్రం దిగుమతికి నిరాకరిస్తున్నారని, దీని వల్ల ధాన్యం కొనుగోలుకు ఆటంకం ఏర్పడుతోందని నిర్వాహకులు చెబుతున్నారు.

కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

కనగల్ : ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించాలని ఐకేపీ నిర్వాహకులకు ఆర్డీఓ జయచంద్రారెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని పర్వతగిరి ఐకేపీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి రైతుల ఖాతాలో నగదు వెంటనే జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ఆయా సెంటర్లకు అవసరమయ్యే లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐకేపీ నిర్వాహకులు రైతుల వివరాలను క్రమ పద్ధతిలో నమోదు చేసి కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఆర్‌ఐ యాదగిరి పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

కేతేపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కేతేపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, యాదవులు బయ్య అంజయ్య, దూబని లక్ష్మణ్, జటంగి సైదులు, పాపయ్య, వెంకటేష్, మల్లయ్య, సొడయ్య, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూసుకుంట్ల దిష్టిబొమ్మ దహనం


ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మర్రిగూడ : వంద పడకల ఆస్పత్రిని మర్రిగూడకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అఖిలపక్ష నాయకులు రోడ్డుపై బైఠాయించి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మండలంలో జరిగే ఆయా కార్యక్రమాలకు హాజరవుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల వాహనాన్ని అడ్డుకుంటారనే సమాచారంతో బీజేపీ, టీడీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, యాసా అమరేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, గొర్రె నర్సింహ, వెంకటంపేట బాలయ్య, పగడాల లింగయ్య, గ్యార గోపాల్, కాసర్ల అంజయ్య, పగిళ్ల లింగస్వామి, జిల్లా కిశోర్, రాజేందర్‌నాయక్, పరుశురాం, మేతరి శంకర్ తదితరులు ఉన్నారు.


నిరుపయోగంగా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం

మునుగోడు : మండల కేంద్రంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నిరుపయోగంగా మారింది. ఏడేళ్ల క్రితం నిర్మించిన కార్యాలయానికి ఐదేళ్ల నుంచి తాళం వేయడంతో దాని నిర్వహణ పట్టించుకునే నాథులు కరువయ్యారు. ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను రద్దు చేయడంతో ఆ కార్యాలయాన్ని అధికారులు ఖాళీ చేశారు. అయితే ఆ కార్యాలయాన్ని ఇతర శాఖకు కేటాయించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించారు. కానీ దానిని ఏ శాఖకు ఇవ్వకపోగా నిర్వహణ గాలికి వదిలేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని సొంత భవనం లేని ఏదేని ప్రభుత్వ కార్యాలయానికి కేటాయించాలని కోరుతున్నారు.


నిరుపయోగంగా ఉన్న కార్యాలయం

మునుగోడు మాజీ ఎంపీపీ యాదగిరి రెడ్డి కన్నుమూత

మునుగోడు : స్వాతంత్ర్య సమరయోధుడు, మునుగోడు మాజీ ఎంపీపీ మాదిరెడ్డి యాదగిరిరెడ్డి (101) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన యాదగిరిరెడ్డి 1957 నుంచి 1985 వరకు కొరటికల్ సర్పంచ్‌గా పనిచేశారు. అనంతరం చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 1985లో బాధ్యతలు నిర్వర్తించారు. మూడేళ్లపాటు చైర్మన్‌గా కొనసాగిన ఆయన 1988లో మొదటిసారి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలుపొంది మునుగోడు మొట్టమొదటి ఎంపీపీగా 1993 వరకు పదవిలో కొనసాగారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు యాదగిరిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


యాదగిరి రెడ్డి (ఫైల్)

రైతులకు బోనస్ ఇవ్వాలి

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి కోరారు. నకిరేకల్ మండలం తాటికల్‌లో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఎగుమతి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు మండల వెంకన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, చెనగాని రాములు, బండమీది శ్రీకాంత్, చెనగాని సైదులు, సురేష్ తదితరులు ఉన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి

అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

చిట్యాల : కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు సమకూర్చిన దుస్తులను(రంజాన్ తోఫా) చిట్యాలలో బుధవారం వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో నకిరేకల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపీపీ కొలను సునిత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక, జిట్ట పద్మ, జమాండ్ల జయమ్మ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, జమీరోద్దిన్, మైనార్టీ నాయకులు అఫ్సర్, ముబీన్, గౌస్, షూకూర్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : దుస్తులు అందజేస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..
రామగిరి(నల్లగొండ): రంజాన్ పండుగ సందర్భంగా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, డీఈఓ భిక్షపతి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ముస్లిం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవన్‌లో..
నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి. వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీశైలం, గౌరవాధ్యక్షుడు రంగయ్య, భవన కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, కార్యదర్శులు ఎండీ హుస్సేన్, సంయుక్త కార్యదర్శులు యాదగిరి, వెంకట్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శంకర్‌రెడ్డి, రామలింగం, గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, రమేష్, పుల్లయ్య, రఘునాథం తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, పెన్షనర్లు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కూసుకుంట్ల
మర్రిగూడ : మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ముస్లింకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు ఎండీ.జబ్బార్, కోఆప్షన్ మెంబర్ యాకుబ్‌అలీ, ఎండీ.రజాక్, గౌస్, వాహిద్ తదితరులు ఉన్నారు.

నకిరేకల్‌లో ..
నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని రహమత్ నగర్ మసీదులో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు గార్లపాటి రవందర్‌రెడ్డి, కంపాసాటి శ్రీనివాస్, యూసఫ్, చింతల శ్రీను, వంటెపాక సతీష్, పందిరి నక్షత్ తదితరుల పాల్గొన్నారు.


కట్టంగూర్ : దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ముస్లింలకు దుస్తుల పంపిణీ
కట్టంగూర్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ముస్లింలకు ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, తహసీల్దార్ దేశ్యానాయక్, ఆర్‌ఐ కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే జానీపాష, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.


నకిరేకల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న దైద రవీందర్, ముస్లిం మత పెద్దలు

మాధారంకలాన్‌లో..
శాలిగౌరారం : రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఇఫ్తార్‌విందు, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మండల అధికారులు మంగళవారం రాత్రి మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో నిర్వహించారు. స్థానిక సర్పంచ్ జేరిపోతుల మంజులచంద్రమౌళి, ఎంపీటీసీ నోముల జనార్దన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్ ఎంపీపీ కందుల అనిత, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎస్‌ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్‌లో..
కనగల్ : మండల కేంద్రంలోని మసీదులో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు ఆధ్వర్యంలో బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, జునైద్, అక్రం, అస్లాం, ఇబ్రహీం, మహ్మద్ ఆలీ, లతీఫ్, సత్తార్, ఏటేళ్లి సైదులు, మండలి చంద్రయ్య, శ్రీరాములు, క్రాంతి, రమేష్, జానీగౌడ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు బుధవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రమేష్, నక్క శేఖర్, సర్దార్, కర్నె యాదయ్య, కుంభం చరణ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి సత్తార్, చాందు, షర్ఫొద్దీన్, అహ్మద్, సలీం, హనుమంతు తదితతరులు ఉన్నారు.


కనగల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిల్లి రామరాజు


నాంపల్లిలో..